
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త


## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య సంఘం కావలి మండల నూతన అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేసిన తటవర్తి రమేష్‌కు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా వుండాలని ఆయన రమేష్‌ను కోరారు. కావలి ఆర్యవైశ్యుల సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఆర్యవైశ్యులకు తనవంతు బాధ్యతగా ఎల్లవేళలా అండగా వుంటానని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## దసరా ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కావలి పట్టణం 32వ వార్డులో వేంచేసి వున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దసరా ఉత్సవాల పోస్టర్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం ముసునూరులోని ఎమ్మెల్యే టిడిపి కార్యాలయంలో ఈ పోస్టర్లను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడారు. అక్టోబరు 3వ తేది నుండి 12వ తేది వరకు పది రోజుల పాటు దసరా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ప్రత్యేక అలంకరణలో అమ్మవారు దర్శనమివ్వడం జరుగుతుందన్నారు. భక్తులు దసరా ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, పల్లపు మోహన్, చిట్టిబాబు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమరాను ప్రశంసించి సత్కరించిన వామ్ అధ్యక్షుడు తంగుటూరి



**కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కావలి అన్నపూర్ణ మార్కెట్ ప్రముఖ వస్త్ర వ్యాపారి, ఆర్యవైశ్య మహాసభ, వామ్ రాష్ట్ర నేత అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తాను ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తంగుటూరి రామకృష్ణ దుశ్శాలువతో సత్కరించి ప్రశంసించారు. పవిత్ర పుణ్యక్షేత్రాలైన తిరుపతి, షిర్డీ, కాశీ, హరిద్వార్‌లలో కాశీ అన్నపూర్ణ ఆర్యవైశ్య వృద్ధాశ్రమాలకు కావలి దాతల నుండి దాదాపు 70 లక్షల రూపాయలు వసూలు చేసి ప్రత్యేకతను చాటిచెప్పారు. ఈ విషయం తెలుసుకున్న వామ్ అధ్యక్షుడు తంగుటూరి దుశ్శాలువతో అమరా సోదరులను ఘనంగా సత్కరించి ప్రశంసించారు. అన్నపూర్ణ మార్కెట్‌లోని అమరా బ్రదర్స్ దుకాణంలో అమరా వేదగిరి సుబ్బరాయుడుని ఘనంగా తంగుటూరి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణా అధ్యక్షుడు నటుకుల గురుప్రసాద్, అమరా వెంకట సుబ్బారావు, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఉపాధ్యక్షుడు ఓలేటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులలో అవకతవకలు బాధ్యుణ్ణి సస్పెండ్ చేసిన పీడీ



**ఉదయగిరి, ఆగష్టు20, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరు మండలం నందిపాడు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న పనులలో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయి వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఇంచార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలసాని శ్రీనివాసులు నల్లబోతుల భాస్కర్ అనే ఫీల్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన అవకతవకలు జరిగిన మాట వాస్తవమని తమ సిబ్బంది జరిపిన విచారణలో నల్లబోతుల భాస్కర్ ఉపాధి హామీ పనులలో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడినట్లు తేలిందని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ఉపాధి హామీ పనులలో ఎవరు అవకతవకలకు పాల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించే పనేలేదని ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వాహనాలు తనీఖి చేసిన సిఐ వేమారెడ్డి



**నంగం ఆగష్టు 20 ప్రభాతవార్త :** సంగం జాతీయ రహదారి కూడలి వద్ద సిఐ వేమారెడ్డి వాహనాలు తనీఖి చేశారు. సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్న వాహనాలకు చలానాలు విధించారు. వాహనదారలు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబందించిన అన్ని కాగితాలు సక్రమంగా ఉండాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతు సంగంలో చోరిల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## హెల్త్ సెంటర్ల ఆకస్మికంగా తనిఖీ



**నెల్లూరు, ఆగష్టు20ప్రభాతవార్త.వైద్యం :** నెల్లూరు జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, నెల్లూరు లెప్రసీ ఎయిడ్స్, టీబి అధికారి డాక్టర్ ఎస్.కె ఖాధర్ వల్లి నగరంలో వున్న రైతు బజార్ రోడ్డు, కిసాన్ నగర్, పిసీ నాయుడు స్ట్రీట్ అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమం ఏ విధంగా జరుగుతుందో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. యూపిహెచ్‌సి పరిధిలో జరుగుతున్న టీబి పరిక్షలు, టీబి రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. దీనికి సంబందించి యూపిహెచ్‌సి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీబి ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ శివ కుమార్, యూపిహెచ్‌సి సిబ్బంది పాల్గోన్నారు.

## కన్నుల పండుగలా కాత్యాయని వత్రమవ్రత మహోత్సవం



**నెల్లూరు, ఆగస్టు20 ప్రభాతవార్త– విద్య :** నగరంలోని సా ్దనిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం శ్రామణమాస మహోత్సవాల్లో భాగంగా మూడవ మంగళవారం కాత్యాయని వ్రత మహోత్సవాన్ని కన్నుల పండుగలా నిర్వహించారు. భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర ్వహించారు. అనంతరం తీర్ద ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు రత్నం జయరామ్, ఈఓ జే.వెంకట సుబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**భూసేకరణ, నీటి వసతి, విద్యుత్ సదుపాయాలు కల్పించాలి**
**వేగంగా అనుమతులు ఇవ్వాలి**
**పక్కాగా క్లస్టర్ డెవలప్మెంటు ప్రోగ్రాం అమలు**
**లబ్ధిదారులకు పిఎంఈజిపి, పిఎం సూర్యఘర్ యోజన పథకాలు అందించేలా చర్యలు**
**జిల్లా కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** జిల్లాలో వేగంగా పరిశ్రమలు స్థాపించేందుకు అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్ కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో ఏర్పాటవుతున్న భారీ పరిశ్రమలకు జిల్లాలో ఏర్పాటవుతున్న భారీ పరిశ్రమలకు అన్ని అనుమతులు, భూసేకరణ, నీటి వసతి, విద్యుత్ మొదలైన సదుపాయాలు వేగంగా కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధ్యమని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ దిశగా కమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో వున్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు పనులు త్వరగా మొదలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు వస్తున్న దరఖాస్తులను సంబంధనల మేరకు ఆమోదించాలన్నారు. దరఖాస్తులను ఎందకు తిరస్కరిస్తున్నారో ఆయా పరిశ్రమల నిర్వాహకులకు తెలిపి, రెక్టిఫికేషన్ చేయించి మళ్లీ ఆయా పరిశ్రమల నిర్వాహకుల చేత దరఖాస్తులు పెట్టించాలని అధికారులకు సూచించారు. క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఎన్ని యూనిట్లు పనిచేస్తున్నాయి? అవి ఇళ్లల్లో ఉన్నాయా? దుకాణాల్లో ఉన్నాయా? ఎంత మంది పనిచేస్తున్నారు. వంటి వివరాలు సేకరిస్తూ సర్వే చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, ఆయా పథకాలను అందించి వారు మరింత ఆర్థికంగా వ్యాపారాన్ని వృద్ధి చేసుకునేందుకు సహకరించాలన్నారు. ఇళ్లల్లో యూనిట్లు నిర్వహిస్తున్న లబ్ధిదారులకు 300 యూనిట్ల వరకు ఎపిఎస్‌పిడిసిఎల్ ద్వారా ఉచిత విద్యుత్ అందించే ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం, యూనిట్ల విస్తరణ, మరొక యూనిట్ స్థాపనకు పిఎంఈజిపి పథకాన్ని బ్యాంకర్లతో మాట్లాడి అందించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ పిఎంఈజిపి పథకం వర్తించేలా లబ్ధిదారుల సర్వే చేసి ఎంతమేర రుణం అవసరమో తెలుసుకుని దరఖాస్తు చేయించాలన్నారు. రెడిమెడ్స్, గోల్డ్, ఆఫ్‌సెట్, వెబ్ ప్రింటింగ్, నోట్ బుక్ తయారీ క్లస్టర్ లబ్ధిదారులను ఎంపిక చేసి ఖాదీ విలేజ్ ఇండస్ట్రీయల్ బోర్డు, జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. జిఎం సుధాకర్, ఏపిఐఐసి జడ్ఎం విజయరత్నం, డివిఓ సుస్మిత, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయ న్, సోమశిల, కండలేరు ప్రాజెక్టుల ఎస్ఈలు ఎం.వి రమణారెడ్డి, బివి రమణారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, ఉపకార్మికశాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా జనరల్‌బాడీ సమావేశం



**నెల్లూరు, ఆగస్టు20 ప్రభాతవార్త–విద్య :** సిపిఐ పార్టీ జిల్లా జనరల్ బాడీ సమావేశం మంగళవారం నగరంలోని స్థానిక ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యాయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదరి శ్ర ముప్పాళ్ల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో తమ పార్టీ సాగించిన పోరాటాలకు ప్రత్యేక స్ధానం ఉందనారు. కేంద్రంలో బిబెపి ఎన్నికలకు ముందు 400 స్ధానాలకు పై చిలుకు స్ధానానలు సాదిస్తాదని ఊదర గోట్టారని, ఎన్నికల్లో ప్రజలు తక్కువ సీట్లు ఇవ్వటంతో అన్నీ పార్టీలను కలుపుకుని అధికారాన్ని చేజికించుకోవటం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్దిని పక్కట బెట్టారని, కేవలం బటన్ నొక్కడమే పరిపాలన అని భ్రమ పడ్డారన్నారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ అందరిని ఇబ్బందులకు గురిచేశారని చిరవకు ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పలేదన్నారు. ఓటమిని పక్కన పెట్టి 11 సీట్లతోప్రజల పక్షాల అసెంబ్లీల్లో మాట్లాడాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. అనేక పోరాటాలు చేసి విజయాలు చవిచూసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్, హరినాథ్‌రెడి, సయ్యద్ సిరాజ్, రమణయ్య, మధు, సాయి, సురేష్, రామరాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.,

# మాతాశిశు మరణాలను తగ్గించడానికి చర్యలు చేపట్టాలి



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో మాతాశిశు మరణాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు జిల్లాలో సంబంధించిన ఆరు మరణాల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హై రిస్క్ ఉన్న కేసులను ముందుగానే గుర్తించి ఆధునిక వసతులన్ని జిజిహెచ్ లాంటి పెద్ద ఆసుపత్రులకు తరలించాలన్నారు. చివరి నిమిషంలో పిహెచ్‌సిల నుండి పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉండదన్నారు. అదే విధంగా మొదటిసారి చెకప్‌కు వచ్చినప్పుడే ఆధార్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డులను పరిశీలించి, ఆయా కార్డులు లేని వారికి ఇప్పించుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా పిహెచ్‌సి, సిహెచ్‌సి స్థాయిలోనే పేషంట్ వివరాలను అభయాప్‌లో నమోదు చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా మాతాశిశు మరణాలు సంభవించినప్పుడు ఆయా కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి తప్పనిసరిగా పోస్ట్‌మార్టం చేయుటకు కృషి చేయాలన్నారు. ఈ విషయమై వైద్యాధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే విధంగా సరైన రక్త నిల్వలు అందుబాటులో ఉండేట్లుగా చూసుకోవాలని, అవసరమైతే రెడ్ క్రాస్ సంస్థతో మాట్లాడి ప్రతి నెల రక్త సేకరణకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, జిజిహెచ్ సూపరింటెండెంట్ సిద్ధా నాయక్ పాల్గొన్నారు.

# కావలి ఎమ్మెల్యే దగుమాటిని ప్రశంసించిన వామ్ అధ్యక్షులు తంగుటూరి




**కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కావలి పట్టణ నడిబొడ్డున ఎయం బేకరి ఎదురుగా అన్న క్యాంటిన్ సమీపంలో కావలి ప్రత్యేకతను ఇనుమడింపజేసేలా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వంద అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేయడం ఎంతైనా ప్రశంసనీయమని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు(వామ్), సినీ నటులు తంగుటూరి రామకృష్ణ తెలిపారు. ఆయన పలువురి నేతలతో ఈ ప్రాంతాన్ని సందర్శించారు. వంద అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేసి జాతీయ భావాన్ని పెంపొందించారన్నారు. అంతేకాకుండా ఐ లవ్ యు కావలి ఐకాన్‌ను ఎంతో ముచ్చటగా రూపొందించారన్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు పనిచేసిన కావలి ఎమ్మెల్యేల చిత్రమాలికలతో పాటు స్వాతంత్ర సమపార్జనకు పాటుపడ్డ మహాత్మా గాంధీ, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు జాతి ప్రత్యేకతను చాటిచెప్పిన నందమూరి తారక రామారావు తదితర దేశ నాయకుల చిత్రమాలికలను ఏర్పాటు చేయడం ఎమ్మెల్యే కృష్ణారెడ్డికే దక్కిందన్నారు. స్వీయ నిధులతో ఇంత అద్భుతంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. రాత్రి వేళలలో రంగురంగుల లైట్లతో ఎంతో ఆహ్లాదవాతావరణం, సిట్టింగ్ పాయింట్ ఏర్పాటు చేసి ప్రజల్ని ఈ ఐకాన్ వైపు మళ్లించడం గొప్ప విశేషమన్నారు. ఆయన వెంట కాశీ అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రం ఇసి సభ్యుడు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కావలి ప్రముఖ వస్త్ర వ్యాపారి అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు నటుకుల గురుప్రసాద్, ఆంధ్రప్రదేశ్ గ్రీవెన్స్ రెడ్రసల్ కమిటీ సభ్యుడు(సెంట్రల్ జిఎస్టీ) , కావలి ప్రముఖ వస్త్ర వ్యాపారి అమరా వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు 3 వాహనాలు బహుకరణ

## జెండా ఊపి ప్రారంభించిన మాజీ మంత్రి సోమిరెడ్డి



**నెల్లూరు క్రైం, ఆగస్టు 20, ప్రభాతవార్త :** జిల్లా పోలీసు శాఖకు 3 బొలేరో వాహనాలను సిఎస్ఆర్ నిధుల కింద జిఈఎఫ్ సంస్థ అందజేసింది. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో మాజీ మంత్రి సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వాహనాల తాళాలను జిల్లా ఎస్పి అందజేస్తూ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం పోలీసులు రేయింబవళ్లు పనిచేస్తుంటారని, వారికి మంచి వాహనాలు అవసరం ఉందన్నారు. ఎస్పి ఆధ్వర్యంలో జిల్లాలో విజయవంతంగా శాంతి భద్రతలు పరిరక్షణ కోసం, సిఎస్ఆర్ నిధుల ద్వారా పోలీసులకు కావాల్సిన అత్యవసర సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా పోలీసు యంత్రాంగానికి సహకరిస్తున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి, జిఈఎఫ్ సంస్థ వారికి జిల్లా ఎస్పి కృష్ణకాంత్ కృతజ్ఞతలు తెలియజేశారు. వారి తోడ్పాటుతో జిల్లా ప్రజలకు మరింత ఉత్సాహంగా సేవ చేస్తామని, భవిష్యత్‌లో కూడా మరింత సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిఈఎఫ్ మేనేజర్ బాలసుబ్రమణ్యం, ఏజిఎం పంపాపతి, అడిషనల్ ఎస్పి అడ్మిన్ సౌజన్య, అడిషనల్ ఎస్పి ఎఆర్ శ్రీనివాస రావు, కావలి డిఎస్‌పి వెంకటరమణ, ఎంటిఆర్ఐ అంకమరావు, డిటిసిఆర్ఐ థామస్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్సు రెండు ట్రిప్పులు నడపాలంటు విద్యార్థుల నిరసన



**సీతారామపురం ఆగస్టు 20 ప్రభాతవార్త :** సుమారు 120 మంది విద్యార్థులకు కేవలం ఒక్క స్టూడెంట్ బస్సు ను కేటాయించడంపై విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తు మంగళవారం ఉదయగిరి డిపోకి చెందిన స్టూడెంట్ బస్సు ను మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామం వద్ద విద్యార్థులు, గ్రామస్తులు స్కూల్ బ్యాగులను ,రాళ్ళను, అడ్డుగా పెట్టి బస్సు ను నిలిపి వేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామస్తులు మాట్లాడుతు విద్యార్థుల కోసం కేటాయించిన స్టూడెంట్ బస్సు లో ఇతర ప్యాసింజర్లను ఎక్కించుకుంటున్నారని అందువల్ల తాము తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని బస్సు పాసులు ఉన్నా ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందని విద్యార్థులు తెలిపారు. త్రాగుబోతులు బస్సు లో ఎక్కుతుండడంతో తమకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు,ప్యాసింజర్లు ఎక్కడంతో తమకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని ఆక్రమంలో సోమవారం కళ్యాణ్ అనే విద్యార్థి బస్సు లో నుండి జారిపడి గాయాలు పాలైయ్యాడని అన్నారు.దీనిపై ఉదయగిరి డిపో మేనేజర్‌కు సమాచారం తెలుపగా తమకు ఏమి సంబంధం లేదని ఎవ్వరు పడితే మాకేమని సమాధానం చెప్పారని తెలిపారు. అధికారులు స్పందించి బస్సు వేళలలో మార్పులు చేసి రెండు ట్రిప్పులు బస్సు నడపాలని వారు డిమాండ్ చేశారు.సీతారామపురం మండల కేంద్రంలో,ఇంటర్‌మీడియట్ మరియు డిగ్రీ, ఇతర ప్రభుత్వ,ప్రవేటు పాఠశాలలకు వెళ్లాలంటే తాము ఒకింత యుద్ధమే చేయాల్సి వస్తుందని విద్యార్థులు వాపోయారు. అధికారులు స్పందించి బస్సు వేళలు మార్పు చేసి గతంలో ఉన్న విధంగా రెండు ట్రిప్పులు కొనసాగించాలని కోరారు.

## జ ముసునూరు జెడ్పీహెచ్ పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్‌ను అభినందించిన ఎమ్మెల్యే



**కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు జెడ్పీహెచ్ పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన జలదంకి వెంకటయ్యను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అభినం దించారు. మంగళవారం జలదంకి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలి శారు. విద్యాకమిటీ ఛైర్మన్‌గా ఏకగ్రీ వంగా ఎంపికైన జలదంకిని దుశ్శా లువతో సత్కరించి ప్రశంసించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సహకారంతో ఈ పాఠశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని జలదంకి వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి మందా శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర,యువమోర్చ నాయకులు దేవళ్ల రాకేష్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## దోమల్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి



**కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** దోమల్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు చేపట్టాల్సి న కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. కావలి గొల్లమూడివారి వీధిలో వున్న నలంద ఒలంపియాడ్ స్కూల్ యాజమాన్యం మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు ' డియర్ మస్కిటో గో అవే' అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మలిశెట్టి ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. దోమల్ని ఏ విధంగా నిర్మూలించాలి, ఇంటి ఆవరణలో మురికి గుంటలు లేకుండా ఏ విధంగా జాగ్రత్త పడాలి అన్న విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నలంద ఒలంపియాడ్ స్కూల్ డైరెక్టర్ యం.డి.వసీమ్ మాట్లాడుతూ దోమ కాటు వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా తదితర అనేక వ్యాధులు వస్తాయన్నారు. ఎంతో మంది ప్రజలు ఈ వ్యాధుల బారినపడుతున్నారన్నారు. దీనికి కారణం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడమేనన్నారు. తమ నలంద ఒలంపియాడ్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు అందరం కలిసి ప్రజల్లో దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులు, నివారణోపాయాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు టిడిపి అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి పసుపులేటి నారాయణ, పట్నం శివ, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా పై అవగాహన ర్యాలీ



**పొదలకూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని మహ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, డాక్టర్ కిరణ్ రిషిత ఆధ్వర్యంలో మలేరియా మహోత్సవాలు సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్ రోనాల్డ్ రాస్ మొట్టమొదటిసారిగా మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుందని 1902లో కనుగొన్నారు. అందువల్ల ఆగస్టు 20వ తేది సర్ రోనాల్డ్ రాస్‌కి గుర్తుగా మలేరియా దోమ నిర్మూలన దినోత్సవం జరుపుకోవడం ప్రారంభమైందన్నారు. ప్రజలందరూ కూడాను దోమకాటు వ్యాధులైన మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, మెదడువాపు, ఫైలేరియా లాంటి వ్యాధుల నుండి రక్షణ పొందుటకు దోమల లార్వాను నిర్వీర్యం చేయుటకు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించాలని, డ్రైడే ఫ్రైడే అవగా ప్రతి శుక్రవారం ప్రతి ఇంటిలో వారానికి మించి నిలువ ఉన్న నీటిని ప్రారంబోసి తాజాగా నీరు నింపుకోవడం ద్వారా దోమల వృద్ధిని, తగ్గించవచ్చునని డాక్టర్ స్రవంతి, డాక్టర్ కిరణ్ రిషిత తెలియజేయడం జరిగిందన్నారు. ఈ ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీలో హెల్త్ సూపర్వైజర్ కె. శ్రీనివాసులు, సీనియర్ సహాయకులు వాసుదేవరావు, ఆరోగ్య సహాయకులు, సచివాలయం ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఎన్ఆర్‌యిజిఎస్ సామజిక తనిఖి ప్రజావేదిక



**జలదంకి, ఆగస్ట్20, ప్రభాతవార్తః** మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పదక సామాజిక తనిఖి ప్రజావేదిక కార్యక్రమం మంగళవారం స్తానిక ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలో చేపట్టిన ఉపాదిహామీ పదకంకింద పనిదినాలుచెల్లింపులకు సంబంధించి ఆడిట్ నిర్వహించారు.2024,2025కు సంబంధించిన పనులు, పనిదినాలు,చెల్లింపులపై ఇటీవల ప్రతి గ్రామస్థాయిలో ప్రదర్శించి గ్రామసభులు నిర్వహించారు.అనంతరం ప్రజావేదిక చేపట్టారు.ఈసందర్భంగ ఆయా క్షేత్రస్థాయి అసిస్టెంట్ పరిధిలో జరిగినవాటిపై సమగ్రంగ విచారించారు.ఈసందర్భంగ మండల పరిధిలో ఈపదకంకింద 5,72,623రూపాయల రికవరి చేయవ లసివుందని తేల్చారు సంబందిత ఎఫ్‌ఎలకుకు ఎంతమొత్తం అన్నది తెలియజేశారు.కొన్ని పంచాయతీలలో ఎఫ్ఎలు అవకతవకలకు పాల్పడ్డారని నేతలు అదికారులకు ఫిర్యాదులు చేసి విచారణ చేపట్టాల్సిందిగ కోరారు. మండల మాజీ ఉపాధ్యక్షుడు తల్లపనేని మధుసూదన్‌నాయుడు ఈబహిరంగ చర్చకు సంబందించిఅదికారులు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండ నిర్లక్ష్యం చేశారని ఫిర్యాదుచేశాడు.తగుచర్యలు తీసుకోవాలని కోరాడు.దీనిపై ఆరాతీసినపిడి ఆగ్రహం వ్యక్తంచేశాడు.పిడి మాట్లాడుతు గ్రామాలలో పనులకు సంబందించి అంతా పారదర్శకంగ చేపట్టాలని చేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో అడిషనల్ పిడి విజయలక్ష్మి,అంబుడ్స్‌మెన్ వెంకట్‌రెడ్డి,సీనియర్ క్వాలిటి కంట్రోల్ అధికారి వేణుగోపాల్,ఇన్‌చార్జ్ఎంపిడిఒ చంద్రశేఖరి,ఎపిఒ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఐఎఫ్‌పి ప్యానెల్స్ ను సరఫరా చేయాలి-బిటిఏ



**ఉదయగిరి, ఆగస్టు 20 ,ప్రభాతవార్త:** ఈ రోజు ఉదయగిరి మండలంలోని గండిపాలెం, ఉదయగిరి వెంగళరావు నగర్,గడ్డంవారిపల్లె కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో బిటిఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా బిటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.లక్ష్మయ్య గారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు ఐఎఫ్‌పి ప్యానెల్స్ అందించి గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు.బి.టి.ఏ జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు గారు మాట్లాడుతూ సర్దుబాటు ప్రక్రియలో అవకతవకలు లేకుండా సజావుగా అందరికీ సమన్యాయం జరిగే విధంగా సర్దుబాటు చేయాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ గారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం బహుజన టీచర్స్ అసోసియేషన్ ముందుండి పోరాడుతుందని,ఉపాధ్యాయులు ఆదరించాలని కోరారు.ఉదయగిరి మండల అధ్యక్షులు జ్యోతి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ ఉదయగిరి మండలంలో బి టి ఏ చక్కగా పనిచేస్తుందని దానికి నిదర్శనంగానే ఈ రోజు క్యాంపెయిన్ లో ఎక్కువ మంది సభ్యత్వాన్ని స్వీకరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కృష్ణ ప్రసాద్ గారు,మండల అధ్యక్షులు నాగేశ్వర రావు,సురేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాది టీకాలు వేయించుకోండి

**వరికుంటపాడు, ఆగష్ట్20, ప్రభాతవార్తః** పశువుల్లో వచ్చే గాలికుంటువ్యాధి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని మంగళవారంనుండి సెప్టంబర్ 18వరకు నిర్వహిస్తున్నట్లు పశువైద్యాదికారి రాఘవేంద్రశర్మ తెలిపారు.ఈటీకాల వలన పాడిపశువుల్లో పాల ఉత్పత్తిన్ని తగ్గకుండ నివారించవచ్చని దూడల్లో మరాణాలు తగ్గించి ఆరోగ్యంగ ఎదగడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.కాబట్టి పశుపోషకులు నాలుగునెలలు దాటిన ప్రతి పశువుకు తప్పని సరిగ టీకాలు వేయించాలని కోరారు.

## టెన్త్‌లో నూరుశాతం ఫలితాలు సాధనకు కృషి చేయాలి

**గుడ్లూరు(కందుకూరు), ఆగష్టు 20, ప్రభాతవార్త :** జరిగే విద్యాసంవత్సరంలో పదో తరగతిలో నూరుశాతం ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కందుకూరు డిప్యూటీ డీఈఓ రఘురామయ్య అన్నారు. మండల కేంద్రమైన గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రఘురామయ్య మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసకొని ప్రత్యేక ప్రణాళికల ద్వారా వారికి పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. పాఠ్య ప్రణాళికలు డైరీలు సక్రమంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాలలో తరగతి గదుల కొరత ఉన్నందున నాబార్డు ద్వారా నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా చూడాలని ప్రధానోపాధ్యాయులు రామ్‌మోహన్‌రావుకు సూచించారు. పాఠశాలలో ఈ విద్యాసంవత్సరంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ ఇంటర్‌లో పాఠ్యాంశాలు బోధించడానికి ఉపాధ్యాయుల కొరత ఉందని వారిని వెంటనే భర్తీ చేయాలని ప్రధానోపాధ్యాయులు రామ్‌మోహన్‌రావు డిప్యూటీ డీఈఓ రాఘురామయ్యకు తెలియజేశారు. ఉపాధ్యాయుల నియామకానికి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఈఓ తెలిపారు.

## మొదటిసారిగా స్మార్ట్ మీటర్ ప్రారంభం



**నెల్లూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త– వైద్యం :** జిల్లాలో మొదటిసారిగా స్మార్ట్ మీటర్‌ను తెలుగు రంగ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ తెలిపారు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ మొదటగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం యుద్ధప్రాతిపదికన అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. మొదటగా నెల్లూరు టౌన్ డివిజన్‌లోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్ సెక్షన్ నందు తెలుగురంగ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆఫీసుకు స్మార్ట్ మీటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ స్మార్ట్ మీటర్ పనితీరు చాలా అద్భుతంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు పక్రియ వేగవంతంగా జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కనస్ట్రక్షన్ తనమాల శ్రీధర్, డిప్యూటీ ఇంజనీర్ ఏకే నగర్, ఆకురాతి అశోక్, సురేష్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, పెంచల్ ప్రతాప్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల స్వాధీనం



**గుడ్లూరు(కందుకూరు) ,ఆగష్టు 20, ప్రభాతవార్త :** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను మండలంలోని పొట్లూరు గ్రామం వద్ద పోలీసులు సోమవారం అర్ధరాత్రి స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ప్రకారం మన్నేరు నుంచి ఇసుకను అక్రమంగా కావలికి తరలిస్తున్నారని సమాచారం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ భాస్కరరావు తన సిబ్బందితో కలిసి పొట్లూరు వద్ద నిఘా వేసి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. అలాగే గుండ్లపాలెం అడ్డరోడ్డు వద్ద ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని నలుగురు డ్రైవర్లను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసినట్లు భాస్కరరావు తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు మొదటిసారి పట్టుపడితే 10 వేలు జరిమాన, రెండో సారి పట్టుబడితే రూ.20వేలు జరిమాన ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని ఎస్సై లక్ష్మణరావు తెలిపారు. అలాగే రెండు అంతకన్నా ఎక్కువ సార్లు పట్టుబడిన ట్రాక్టర్లను కోర్టులో అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## చిరమనలో ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవం



**అనుమనముద్రంపేట, ఆగస్ట్ 20ప్రభాతవార్త:** మండలంలోని చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ నాగవినూత ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ సర్ రోనాల్డ్ రాస్ బ్రిటీష్ వైద్యుడు, శాస్త్రవేత్త , మలేరియా జీవిని కనుగొన్నాడన్నారు. ఈసందర్భంగా సర్ రోనాల్డ్ రాస్ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో చిరమన పిహెచ్‌సి పిహెచ్ఎన్ వి.జ్యోతి, సబ్‌యూనిట్ అధికారి షేక్ ఖాదర్‌బాషా, ఎంపిహెచ్ఇఒ షేక్ షఫి, సూపర్‌వైజర్ వి.సలోమి, ఎఎన్ఎంలు , ఆశాకార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం



**నెల్లూరు, ఆగస్టు20 ప్రభాతవార్త–విద్య :** ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మంగళవారం నగరంలోని స్థానిక పిఎంఆర్ పాఠశాల నందు జిల్లా మలేరియా అధికారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, అవగాహణ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా జిల్లా వైద్యాదికారి ఎం.పెంచలయ్య పాల్గొని మాట్లాడారు. 1897లో సర్ రోనాల్డ్ రాస్ అనాఫిలిస్ ఆడ దోమద్వారా మానవుల్లో మలేరియా వ్యాపిస్తుందని కనుగోనటం జరిగిందన్నారు. ఆడ దోమల వలన ఈ వ్యాధి వ్యాపిస్తుందని రుజువు చేసిన శాస్త్రవేత్తను స్తరించుకుంటూ నేడు ప్రపంచ దోమల దినోత్సవాన్ని జరుపుకోవటం జరుగుతుందన్నారు. దోమలు కుట్టకుండా, దోమలు పుట్టకుండా చేయ్యాలంటే వాటిని లార్వా దశలోనే అంతమెందించాలన్నారు. పరిసర ప్రాంతాల్లో వృధా నీరు నిలువ చేయకుండడా చూసుకోవాలని కోరారు. ప్రజలు తప్పని సరిగా దోమతెరలు వాడాలని సూచించారు. అనంతరం శాస్త్రవేత్త చిత్రపటానికి పూలమాలలు వేసి వివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు వెంకటేశ ర్వర్లు, అలేరియా అధికారి నాగార్జున రావు, శ్యాంసన్‌బాబు, జయరాం, ప్రతిమ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ రెండో దశ ఆన్‌లైన్ ప్రవేశాలు ఆగష్టు 22నుండి ప్రారంభం



**కందుకూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాలతో ఈనెల 22వ తేదీ నుండి డిగ్రీ రెండో దశ ఆన్‌లైన్ అడ్మిషన్లు మొదలవుతాయని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ(అటానమస్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో చేరాలనుకున్న విద్యార్థులు ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేయించుకో వాలని ఆయన కోరారు. అలాగే 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఓపెన్ అవుతాయి, 29వ తేదీన రెండో దశ సీట్ల కేటాయింపు జరుగుతుందని, సెప్టెంబర్ మూడో తేదీ లోపు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సుల్లో ఖాళీలు కలవని తెలిపారు. అలాగే మొదటి సంవత్సరం ప్రవేశం పొందే పేద విద్యార్థులు వారి చదువు ఆటంకం లేకుండా కొనసాగించేందుకు వారు కట్టే ఫీజులో రూ.2వేల రూపాయల వరకు రాయితీ ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ రాయితీ సొమ్మును కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది భరిస్తారని తెలియజేశారు.

## గాలికుంటు వ్యాధి పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలి



**కందుకూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** గాలికుంటు వ్యాధిపట్ల పశుపోషక రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు అందజేస్తుందని దీన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. మంగళవారం కందుకూరు మండలం కోవూరు పశువైద్య కేంద్రంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమంను గ్రామ సర్పంచ్ మాధవరావు ప్రారంభించారు. కోవూరు గ్రామ పశుపోషకులు అందరూ ఈ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని, మేలైన యాజమాన్య పద్ధతులతో పాల దిగుబడి పెంపొందించుకొని రైతులు ఆర్థికంగా లాభపడాలని కోరారు. కోవూరు పశువైద్యులు డాక్టర్ ఎస్.సుధాకర్ మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి అప్తా వైరస్ వల్ల పికర్నో విరిడే అనే వెరియంట్ వలన వస్తుందని అంటు వ్యాధి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని కావున కోవూరు పశు వైద్య కేంద్రం పరిధిలో ఉన్న పది పంచాయతీలలో ఈనెల ఆగష్టు 20వ తేదీ నుండి సెప్టెంబర్ 12వ తేదీ వరకు కోవూరు, పందలపాడు, జిల్లెలమూడి, కొండికందుకూరు, నరిశెట్టివారిపాలెం, మరియు జి.మేకపాడు గ్రామాల్లో రైతు సేవా కేంద్రంలో ఉన్న పశువైద్య సహాయకులు ప్రతి ఇంటిలో ఉన్న గేదెలు, మరియు తెల్ల పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలు ప్రతి రైతు తప్పనిసరిగా వేయించుకోవాలని తెలియజేశారు. గాలికుంటు వ్యాధిసోకితే జ్వరం రావడం, నోటిలో కాళ్ళ మధ్యలో పుండ్లు రావడం, చూడి గేదెలు అబర్షన్ అవటం, దూడలు చనిపోవడం, పాల దిగుబడి పూర్తిగా తగ్గిపోతుంది. కాబట్టి రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. కావున అందురూ తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాదెళ్ల రమణయ్య, జిల్లెలమూడి రవికుమార్, కోవూరు గోపాలకృష్ణమూర్తి, పశుపోషకులు కోవూరు పశువైద్య కేంద్రం సహాయకులు జి.విజయ్ సాగర్, రైతు సేవా కేంద్రం సహాయకులు వి.వేణు, ఎన్.లోకేష్ కుమార్, పి.జయ సుహాస్ పాల్గొన్నారు.

## విశ్వనాధపురంలో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



**లింగసముద్రం(కందుకూరు), ఆగష్టు 20, ప్రభాతవార్త :** లింగసముద్రం మండలంలోని విశ్వనాధపురం గ్రామంలో మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువైద్యాధికారి డాక్టర్ వై.శ్రీకాంత్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం గాలికుంటు నివారణకు ఉచితంగా టీకాలు ఇస్తుందని ఆగష్టు 20నుండి 30వరకు మండలంలో ఉన్న అన్ని పశువులకు గాలికుంటు నివారణకు ఉచితంగా టీకాలు వేస్తామని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. గాలికుంటు వ్యాధి సోకితే పాలదిగుబడి తగ్గి, ఆ పాలు తాగిన దూడలు మరణించే అవకాశం ఉందని, చూడి గేదెలు ఈసుకు పోతాయని ఈ ప్రమాదకరమైన వైరస్ వ్యాధి గాలి ద్వారా వ్యాప్తి చెందును కావున నివారణకు టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్‌ఏ సీహెచ్ మహేంద్ర, పశుసంవర్ధక సహాయకులు జే.ప్రవీణ్, చౌదయ్య, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి



**కందుకూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** కందుకూరు పురపాలక సంఘంలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని సీఐటీయు పట్టణ కమిటీ డిమాండ్ చేశారు. జీతాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమీషనర్‌కి వినతిపత్రం అందజేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఒకటో తేదీన చెల్లించాల్సి న జీతాలు 20వ తేదీ వచ్చినా కార్మికులకు జీతాలు చెల్లించలేదని 1వ తేదీన జీతాలు ఇవ్వకపోతే నెలవారీ కుటుంబాల్లో నిత్యవసర వస్తువులు పిల్లల చదువులు నెలవారీ కట్టాల్సిన వడ్డీలు అనేక సమస్యల తోటి కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అధికారులు వెంటనే మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ఏ గౌస్, సీఐటీయు ఎం.ప్రసాద్, డీఎం రాయుడు పాల్గొన్నారు.

## భారమైన పశుపోషణ : పాడికి కరువు



**ఉలవపాడు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** పశుసంపదకు కరువు దెబ్బ తగిలింది. రోజురోజుకు పశువుల సంఖ్య తగ్గిపోతుంది. పంటలు పండకపోయినా సాగులో నష్టాలను చవిచూసినా ఆ రైతుకు ఆసరాగా ఉండే పశువులు కబేళాలకు తరలిపోతున్నాయి. ఒక వైపు కరువు, మరో వైపు వర్షాభావ పరిస్థితుల్లో పశుపోషణ భారమైందని రైతులు, పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూగజీవాలను సంతలో అమ్మకాలకు పెడుతున్నారు. పల్లెల్లో గత వైభవం కోల్పోయి గేదెలు, ఎద్దుల కొష్టాలు శిధిలావస్థకు చేరుకున్నాయి. రైతులకు ఎద్దులు అవసరం ఉన్నా వేల రూపాయల వ్యయం చేసి కొనుగోలు చేయలేక చేసినా మేత కరువుపై పోషణ భారమవుతుంది. పాలిచ్చే గేదెలకు మేత కరువై విక్రయానికి సిద్ధపడుతున్నారు. పాడి పశువులకు పచ్చిమేత, తాగునీరు సైతం దొరికే పరిస్థితి లేదు. దీంతో పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది. గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా అరకొరగా నీటిని సరఫరా చేస్తున్నా పశువుల దాహం తీరడం లేదు. సకాలంలో మేత, నీరు లేకపోవడంతో బక్కచిక్కి పోతున్నాయి. పశుదానాలేక రైతులు వెళ్లి ఎందుముఖం పట్టిన పచ్చిగడ్డిని సైకిళ్లపై వ్యయప్రయాసలకోర్చి కబేళాలకు తరలిస్తున్నట్లు పలువురు పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మండలకార్యాలయాల పనితీరు అధ్వానం పట్టించుకోని పాలకులు



**వలేటివారిపాలెం ఆగష్టు 20, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండల కార్యాలయాల పనితీరు అధ్వానంగా ఉంది. కార్యాలయాధిపతుల అసమర్ధత, ఉన్నతాధికారుల నిర్లక్ష్యం,పాలకుల అశ్రద్ద వెరసి ప్రజలకు శాపంగా మారింది.ప్రజలు నిత్యం ఆయా పనుల నిమిత్తం కార్యాలయాల చుట్టూతిరుగుతున్నారు. సంబందిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రకాశం జిల్లా ప్రజాపరిషత్ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ గుత్తా వెంకట సుబ్బయ్య చొరవతో 1985లో ఎంతో ముందుచూపుతో మండల కార్యాలయాలకు అనువైన స్థలంను గుర్తించారు.వలేటివారిపాలెం గ్రామ సర్వేనంబరు 171లో 16ఎకరాలు కేటాయించారు.దీంతో ఎండీవో,తహసిల్దార్, విద్యుత్, విద్యాశాఖ,పోలీస్ స్టేషన్,హౌసింగు, సచివాలయం,ప్రాథమికఆరోగ్యకేంద్రం, పశువైద్యశాల, ఉపాధిహామీ కార్యాలయం, ఆర్టీసీబస్టాండు, వెలుగు ఆఫీసు,హాస్టల్,హైస్కూలు తదితర కార్యాలయాలన్నీ ఒకచోట ఏర్పాటుచేశారు. సిబ్బందిని నియమించారు. అయితే సిబ్బంది వివిధ కారణాలతో సకాలంలో విధులకు హాజరుకావడం లేదు. దీంతో అర్జీదారులు ఆయా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.అదేవిధంగా సచివాలయాలలో ఉండాల్సి న వీఆర్వోలు, వివిధ పనుల నిమిత్తం మండలానికి వెళ్తున్నట్లు చెప్పుంటారు.మండలానికి వస్తే సచివాలయంలో ఉన్నట్లు చెప్పుంటారు.మరి వీరిని కలవాలంటే కష్టసాధ్యంగా ఉంది.హౌసింగు ఏఈ అడ్రసు ఉండదు.కనీసం ఈ కార్యాలయంపై బోర్డుకూడా లేకపోవడం గమనార్హం. మంగళవారం ఏఈ హాజరుకాలేదు. దీంతో కార్యాలయం వెలవెల బోయింది.ఇక ఏపీవో,ఏపీఎంలు పీఆర్ ఏఈ,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు అపుడపుడు వచ్చిపోతుంటారు.అదేవిధంగా ఎంఈవో-1 పై వలేటివారిపాలెం, లింగసముద్రం, కొండాపురం మూడు మండలాల బాధ్యతలు పెట్టారు.ఆయన ఎక్కడ ఉండాలో...ఎక్కడఉంటారో పోస్టింగ్ ఇచ్చిన అధికారికే తెలియాలి.అయితే ఈయన బాధ్యతలు ఎంఈవో -2 మల్లికార్జున చూస్తుండడం గమనార్హం.అదే విధంగా పలువురు పంచాయతీ కార్యదర్శులుని ఇతర సచివాలయాలకు అదనపు బాద్యతలు కేటాయించారు. వలేటివారిపాలెం కార్యదర్శిని కలవల్లకు,చుండి కార్యదర్శిని అంకభూపాలపురం, బడే వారిపాలెం కార్యదర్శిని అత్తంటివారిపాలెం,అయ్యవారిపాలెం కార్యదర్శిని అమ్మపాలెం, కొండారెడ్డిపాలెం కార్యదర్శిని శింగమనేనిపల్లె,పోలినేనిపాలెం కార్యదర్శిని ఉప్పలపాడు,నలదలపూరులకు,కూనిపాలెం కార్యదర్శిని శాఖవరంకు,నూకవరం కార్యదర్శిని కాగుటూరుకి అదనపు బాధ్యతలు అప్పగించారు. వీరంతా ఏ రోజు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్ధితి.పరిస్ధితులు ఇలా ఉంటే ప్రజలకు సకాలంలో సత్వర సేవలు ఏ మేరకు అందుతాయో ఆలోచించాల్సిన ఆవశ్యకతను పాలకులు, ఉన్నతాధికారులు గుర్తించాలని పలువురు విశ్లేషకులు సూచిస్తున్నారు.ప్రధానంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిజానిజాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## 1792 స్థలాన్ని సర్వేచేయించండి : వెంకటపతి

**వలేటివారిపాలెం ఆగష్టు 21, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం గ్రామ సర్వేనంబరు 179/2ను సర్వే చేయాల్సిందిగా వలేటివారిపాలెం గ్రామరైతు కొంకా వెంకటపతితోపాటు పలువురు రైతులు కోరుతున్నారు.ఈ మేరక తహసిల్దార్‌కి విజ్ఞప్తిచేస్తున్నారు.ఈ సర్వే నంబరులో రెండు ఎకరాల డెబ్బయి ఎనిమిది సెంట్ల స్థలం ఉంది.ఇది దాదాపు 21 మంది రైతులు స్వాధీనంలో ఉంది.ఒక్కొక్కరికి సుమారు 1,2,3,4,5, 6,10,20,29 సెంట్లు ఇలా చొప్పున రకరకాలుగా రెవిన్యూ రికార్డుల్లో ఉంది.ఈ స్థలంలో భవనాలు సైతం నిర్మించారు. ప్రస్తుతం బస్టాండు ఆవరణలో గల బ్యాంకుతోపాటు సమీప కట్టడాలన్నీ ఇందులోనే ఉన్నాయి. అయితే స్వాధీనానుభవంలో ఉన్న స్థలానికి రెవిన్యూ రికార్డులకి పొంతనలేదు. గతంలో ఓ అధికారి దనదాహానికి జరిగిన పొరపాట్లు వలన ప్రస్తుతం ఎవరి హుక్కు భుక్తం ఎంతో తెలియని పరిస్థితి నెలకొందని రైతు వెంకటపతి అన్నారు.ఈ నిర్మాణాలతోపాటు ఖాళీగా ఉన్న స్థలంలో సైతం అనుభవ విస్తీర్ణానికి, రికార్డులకు పొంతనలేదు.మిగిలిన ఖాళీస్థలంలో సైతం నిర్మాణాలకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది పూర్తయితే హక్కుదారులు నష్టపోతారు.నిర్మాణాలు పూర్తయితే తొలగించడం కష్టసాధ్యంగా ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల అధికారులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని హక్కుదారులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 77వ జయంతి వేడుకలు



**కావలి రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 77వ జయంతి వేడుకలు కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పొదలకూరి కళ్యాణ్ సూచనలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్.సురేష్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం కావలి పట్టణంలోని జిడి కాంప్లెక్స్ ఎదురుగా వున్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామమూర్తిపేటలోని కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎల్.సురేష్‌బాబు మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి రాజీవ్‌గాంధీ అని తెలిపారు. గ్రామ పంచాయతీలకు నిధులను కేటాయించి గ్రామాల అభివృద్ధికి పాటు పడడం జరిగిందన్నారు. ఐటి అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిసి జిల్లా కన్వీనర్ కమలాపురి శ్రీనివాసగౌడ్, జలదంకి, బోగోలు, దగదర్తి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేంద్రచౌదరి, కంచి వెంకటేశ్వర్లు, టి.వెంకట రమణయ్య, మైనార్టీ నాయకులు ఎస్.కె.జరీఫ్, కావలి పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంపాని శివకృష్ణ, నవీన, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా అన్న క్యాంటిన్‌లో అన్నదానానికి ఏర్పాటు



**కావలి రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** సెప్టెంబరు 2వ తేది జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలోని అన్న క్యాంటిన్‌లో 1200 మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి డిన్నర్ మూడు పూటలా ఉచితంగా అందించే విధంగా మంగళవారం అన్న క్యాంటిన్ ఇన్‌చార్జ్ రమేష్‌కు జనసేన పార్టీ నాయకులు అడ్వాన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బ సాయివిఠల్, కావలి నియోజకవర్గ పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్, జనసేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు గడె నాగార్జున, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, 13వ వార్డు ఇన్‌చార్జ్ రామాంజనేయులు, 40వ వార్డు ఇన్‌చార్జ్ మధు, అహ్మద్‌లు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు హడలుతున్న ప్రజలు

**కలిగిరి,ఆగష్టు20, ప్రభాతవార్త;**ఆగష్టునెలవెళ్లిపోతున్న తరుణంలోఎండలు40డిగ్రీలు కాయడంతో ప్రజలు ఎండ వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.వేసవికాలమైన మే, జూన్‌నెలలు వరుణుడు కరుణించడంతో వానలు పడుతూ భూమి చల్లబడింది.వాతావరణంకూడా చల్లపడి ప్రజలకు ఉపశాంతి కలిగించింది.దీనితో వేసవికాలం కొంత ఉపశమనం కలిగించిందనిప్రజలు పిరి పీల్చుకున్నారు.వాతావరణం చల్లపడడంతోపాటు మెట్టప్రాంతంతో కురిసిన వానలకు కొంత వరకు నీటిసదుపాయం కలిగింది. దీనితో పశుతులకు,జీవాలకు నీటిసమస్యకూడా తీరింది. ఈతరుణంలో గత 10రోజుల నుండివాతావరణంలో మార్పులు రావడం రోజురోజుకూ ఎండలు అదికమౌతున్నాయి.గత నాలుగురోజులనుండి 38 డిగ్రీల వరకూ వాతావరణం మార్పులు కనిపిస్తూ ఎండలు అధికమౌతున్నాయి. ప్రచార మాద్యమాల్లో మాత్రం వానలు పడతాయని వాతావరణ శాఖ ప్రతిరోజూ ప్రకటనలు ఇస్తున్నా ఎండలు మాత్రం అంతకంతకూ పెరుగుతూ మరలా ఉక్కపోత అదికమౌతుంది.

## పాడి రైతులు గాలికుంటు వ్యాధి టీకాలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు , ఆగస్టు 20 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్థక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు , విడవలూరు మండలాలకు సంబంధించిన పాడి రైతులు ఈ నెల 20వ తేది నుంచి సెప్టెంబర్ 18వ తేది వరకు నిర్వహించే గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణకు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాలుగు నెలలు వయస్సు దాటిన పశువులకు ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ టీకాలు వేసుకుంటే ఈ వ్యాధి సోకిన పాడి పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించుకోవచ్చన్నారు. అదేవిధంగా దూడల్లో మరణాల శాతం తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి ఈ టీకా ఉపయోగపడుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో ఈ టీకా వలన మన పశువుల్లో పని సామర్థ్యాన్ని పూర్తిగా నివారంచుకోవచ్చన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి పాడి రైతు ఈ గాలికుంటు వ్యాధి టీకాలను ఉచితంగా వేయించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కోవూరు , విడవలూరు మండలాలకు సంబంధించి 16 వేల టీకాలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సజ్జాద్ అహ్మద్, రెండు మండలాలకు సంబంధించిన పశు సంవర్థక శాఖ పశు సహాయకులు ఉన్నారు.

## సరుకుల పంపిణీలో వేళలు తప్పక పాటించాలి



**కోవూరు , ఆగస్టు 20 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎండీయూ వాహనాల ద్వారా సరుకుల పంపిణీ విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన వేళలను సంబంధిత డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన డీలర్లు, ఎండీయూ వాహన డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే సరుకులు కార్డుదారులకు సకాలంలో అందజేయాలన్నారు. ఏ ప్రాంతానికి ఈ సరుకులు ఇవ్వబోతున్నారో ముందుగా ఆ ప్రాంత కార్డుదారులకు తగు సమాచారం ఇవ్వాలన్నారు. కార్డుదారులకు ఇచ్చే సరుకుల తూకాలు పారదర్శకంగా ఉండాలన్నారు. అట్లు కాక తమ ఇష్టానుసారంగా అందిస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవి, చౌక డిపో డీలర్ల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, డీలర్లు ఉన్నారు.

## రాజుపాళెం ప్రాధమిక పాఠశాలలో శుభదిన్ భోజనకార్యక్రమం



**మర్రిపాడు, ఆగస్ట్ 20 ప్రభాతవార్త:** మండలంలోని రాజుపాళెం ప్రాధమిక పాఠశాలలో శుభ్‌దిన్ భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన దొమ్మరాజు అనూరాధ ధాతృత్వంతో విద్యార్థులకు ప్రత్యేక వంటకాలతో విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా విందు భోజనాన్ని ఆరగించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాటర్ ప్యూరిఫైర్ మిషన్లుకు మరమ్మతులు




**కోవూరు , ఆగస్టు 20 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని సీఎస్ఆర్ నిధులతో స్థానిక బీసీ బాలికల వసతి గృహంలోనూ కోవూరు ప్రభుత్వ ఆస్పత్రిలోనూ రెండు వాటర్ ప్యూరిఫైర్ మిషన్లను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన కొద్దిరోజులకే ఈ రెండు మిషన్లు మరమ్మతులకు గురి కావడం జరిగింది. ఈ విషయమై ఈ నెల 4వ తేది పనిచేయని వాటర్ ప్యూరిఫైర్ మిషన్ అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎట్టకేలకు అధికారులు స్పందించారు. ఈ మేరకు అటు వసతి గృహంలోనూ ఇటు సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ ఏర్పాటు చేసి ఉన్న రెండు ఆర్వో మిషన్లను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఇటు వసతి గృహంలోని బాలికలు, అటు ఆస్పత్రిలోని రోగులు సంతోషం వ్యక్తం చేశారు.

## కంప్యూటీకరణ పూర్తయితే పాకరదర్శకత



**కోవూరు , ఆగస్టు 20 ప్రభాతవార్త :** జిల్లాలోని 78 సహకార ప్రాథమిక పరపతి సంఘాల్లో కంప్యూటరైజేషన్ ప్రక్రియ కొనసాగుతుందని , ఇది పూర్తయితే పారదర్శకత వస్తుందని కావలి డివిజనల్ కోఆపరేటివ్ అధికారి కె. యలమందారావు అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార పరపతి సంఘంలో మంగళవారం ఆయన ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియ అక్టోబర్ 2 నాటికి జిల్లాలోని అన్ని సొసైటీల్లో పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందన్నారు. తద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు పొందేందుకు పూర్తిస్థాయిలో అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా కంప్యూటరైజేషన్ కార్యక్రమం వలన పారదర్శకత వస్తుందన్నారు. కావలి డివిజన్ పరిధిలో సొసైటీ భవనాలు మరమ్మతుల్లో ఉంటే అటువంటి వాటిని సమీపంలో ఉన్న రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటుకు జిల్లా అధికారులు గ్రీన్ సిగ్నల్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో పడుగుపాడు, పేడూరు సహకార పరపతి సంఘాలను ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. మిగిలిన సొసైటీల్లో సెప్టెంబర్ 15వ తేది నాటికి ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియ నూరుశాతం పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. డీసీసీబీ ద్వారా సాంకేతిక పరమైన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామన్నారు. ఎరువుల లైసెన్సులు కూడా అన్ని సొసైటీలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని సహకార సంఘాల్లో 2023-24కు సంబంధించిన ఆడిట్ కూడా పూర్తికావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి కె. సుబ్రహ్మణ్యం , సీఈవోలు గోవర్ధన్‌రెడ్డి, వంశీ, ఆడిటర్లు సుబ్బరామిరెడ్డి, డీఎల్‌సీవో కె. సుభాషిణి, నిర్మల శివకుమార్, పద్మజ, సుమలత, సూపర్‌వైజర్ కె. రమేష్, సురేష్, సొసైటీ విద్యాధికారి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా అభిషేకాలు





**కోవూరు , ఆగస్టు 20 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారి పవిత్రోత్సవాల్లో భాగంగా మంగళ వారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి అకల్మష హోమం, పంచగవ్యాప్రాసనం, పవిత్రములకు ఆదివాసములు, మహానైవేద్యం కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు శ్రీకాంతాచార్యులు, భాను స్వామి, రాఘవాచార్యులు, జయప్రకాష్ స్వామి, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

**- వైభవంగా గంగాభిషేకం**

స్వామివారి పవిత్రోత్సవాల సందర్భంగా స్థానిక గంగమ్మ దేవాలయంలో ఉన్న బావి నుంచి పవిత్ర జలాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకుని వచ్చి ఆ జలాలతో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు.

## ఉపాధి హామీ పనులలో అలసత్వం తగదు డ్వామ పిడి



**ఉదయగిరి,ఆగష్టు 20 ,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గల స్త్రీ శక్తి భవన్లో ఉదయగిరి సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన ఉపాధి హామీ సిబ్బందితో ఇంచార్జ్ డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ బలసాని శ్రీనివాసులు సమీక్ష సమావవేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పంచాయతీ శాఖకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి గ్రామాలలో అవసరమైన పనికి ప్రజల చేత తీర్మానం చేయించి ఉపాధి హామీ పనులలో భాగంగా ఆయా గ్రామాల సమస్యలను తీర్చే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించడం జరిగిందని అన్నారు.మంత్రి ఆదేశాల మేరకు ఆగష్టు నెల 23వ తేదీ నుండి గ్రామాలలో గ్రామ సభలో నిర్వహించి ప్రజల నుండి వచ్చే ప్రతి వినతిని పరిష్కరించే దిశగా గ్రామంలో పరిసరాల శుభ్రత ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.మస్టర్లు ఖచ్చితత్వంతో రూపొందించుకొని పనులను సక్రమంగా నిర్వర్తించి ఉపాధి పనులకు వచ్చే ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీడి గాయత్రీ దేవి ఎంపీడీవో ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు నిర్వహించిన విద్యాశాఖ



**ఉదయగిరి,ఆగష్టు 20,ప్రభాతవార్త:** ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారులైన షేక్ మస్తాన్ వలి తోట శ్రీనివాసులు అధ్యక్షతన సర్ ప్లస్ టీచర్స్ వర్క్ అడ్జస్ట్మెంట్ పై ఈ రోజు ఉపాధ్యాయ యూని యన్లతో సమావేశము నిర్వహించారు.ఈ సందర్భ ంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 20 లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు,21 నుండి 60 వరకు ఇద్దరు ఉపాధ్యా యుల వంతున మండ˘లంలోని పాఠశాలల్లో మిగిలి ఉన్న ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుల అవసరము ఉన్న పాఠశాలల్లో సర్దుబాటు చేయబడుతుందని తెలియజేశారు.ఈ సమావేశం నందు యుటిఎఫ్ నుండి పణి˘కుమార్, వెంకట˘ెడ్డి పి ఆర్ టి యు నుండి బాలరామయ్య,కరీముల్లా హుస్సేన్,ఏపీటీఎఫ్ నుండి షబ్బీర్, మహమ్మద్ గౌస్. ఖాజా గార్లు పాల్గొన్నారు.

## బీజేపీ మైనార్టీ నేత మృతిపై దిగ్భ్రాంతి



**ఇందుకూరుపేట, ఆగష్టు 20, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని కొమరిక గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు షేక్ అబ్దుల్ రెహమాన్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కైలాసం శ్రీనివాసులురెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీజేపీలో వివిధ హోదాల్లో పనిచేశారని ఆయన మృతి పార్టీకి తీవ్ర లోటని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**కోవూరు నియోజకవర్గ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యుల కెవైసి నమోదు కొరకు పత్రికా ప్రకటన**

నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కోవూరు నియోజకవర్గ పరిధిలో గల దిగువ తెలిపిన 14 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములలో సభ్యులందరూ సహకార సంఘముల కంప్యూటరైజేషన్‌లో భాగంగా తమ యొక్క కెవైసి వివరములు నమోదు చేయించుకొనవలెను. సంఘములో సభ్యత్వం తీసుకొని ఇప్పటి వరకు ఎటువంటి లావాదేవీలు జరపని సభ్యులు సభ్యునిగా కొనసాగాలంటే తమ యొక్క రికార్డులను వెంటనే డిజిటలైజేషన్ చేయించుకో గలరు. మీ యొక్క, నామినీ ఆధార్ కార్డ్ జెరాక్సులు, 1బి/ పట్టాదారు పాస్‌బుక్, పాన్‌కార్డ్, రెండు పాస్ పోర్ట్‌సైజ్ ఫోటోలు, ఫోన్ నెంబరుతో మీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ము కార్యాలయము నందు ఈ ప్రకటన వెలువడిన 15 రోజుల్లోగా వివరములు తప్పనిసరిగా సమర్పించవలెను. లేనియెడల అట్టి సభ్యత్వమును రద్దు చేయబడునని తెలియజేయడమైనది.

1) పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కోవూరు, కోవూరు మండలం. వి-5660 — సెల్: 8688284708
2) గుండాలమ్మపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రాజుపాళెం ఎల్-73 - కొడవలూరు మండలం. — సెల్: 9392466106
3) గండవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గండవరం కె3164 - కొడవలూరు మండలం. — సెల్: 9398839795
4) యల్లాయిపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యల్లాయిపాళెం ఎన్ఆర్46 - కొడవలూరు మండలం — సెల్: 9441767767
5) తలమంచి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తలమంచి వి.586 - కొడవలూరు మండలం. — సెల్: 9948951264
6) ముదివర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముదివర్తి వి.788 - విడవలూరు మండలం. — సెల్: 9441004003
7) ఎస్‌విడివరిణి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పావిళ్ళ కె.165 - విడవలూరు మండలం. — సెల్: 8074217155
8) విడవలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం విడవలూరు వి.1365 - విడవలూరు మండలం. — సెల్: 9704887255
9) పార్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పార్లపల్లి కె-1, విడవలూరు మండలం. — సెల్: 7330861076
10) దామరమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దామరమడుగు వి-5663, బుచ్చిరెడ్డిపాళెం మండలం. — సెల్: 9494896876
11) బుచ్చిరెడ్డిపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం క్రెడిట్ సొసైటీ ఎల్‌టిడి నెం.క369, బుచ్చిరెడ్డిపాళెం మండలం. — సెల్: 8008315951
12) వవ్వేరు కో-ఆపరేటివ్ రూరల్ క్రెడిట్ సొసైటీ ఎల్‌టిడి నెం.కె-70, బుచ్చిరెడ్డిపాళెం మండలం. — సెల్: 9866800121
13) నిడుముసిలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిడుముసిలి వి-927, ఇనమడుగు మండలం. — సెల్: 9177488609
14) ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఇందుకూరుపేట మండలం, నెం.ఎల్039 — సెల్: 7032365029

**వివరములకు ముఖ్య కార్యనిర్వహణాధికారులను సంప్రదించగలరు**

## దోమల నివారణ దినోత్సవ ర్యాలీ



**ఉదయగిరి,ఆగష్టు 20,ప్రభాతవార్త:** దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో వైద్య సిబ్బంది ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శివకల్పన రెడ్డి మాట్లాడుతూ సర్ రోనాల్డ్ సన్ 1887వ సంవత్సరము మలేరియా వ్యాధి పారాసైట్ను ఆడ అనాఫిల్స్ దోమ యొక్క జీర్ణాశయం నందు పారాసెట్ కనుగొని తద్వారా వ్యాధి వ్యాప్తి జరుగుతుందని ప్రపంచానికి తెలియజేశారు.ఆ రోజున పురస్కరించుకొని ప్రతి సంవత్సరము ప్రపంచ దోమల దినోత్సవం గా జరుపుకుంటాము ఈ సందర్భంగా గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించవలెనని రాత్రుల్లో నిద్రించు సమయంలో శరీరమును పూర్తిగా కప్పి ఉంటే దుస్తులు ధరించవలెనని దోమ కాటు నుండి పూర్తిగా రక్షణ పొందుటకు నిద్రించే సమయంలో దోమ తెరలు వాడాలని ఇంటి యందు ఇంటి పరిసరాలలో నీటినిలువలు లేకుండా వారానికి ఒకసారి శుభ్రపరుచుకోవాలని తద్వారా కీటక జనత వ్యాధులైన మలేరియా డెంగు చికెన్ గున్యా బోదకాలు పై వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి సబ్ యూనిట్ అధికారి ఎస్‌జి నౌషద్ బాబు గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని శివ కల్పన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివకుమారి మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మకు పొంగళ్ళు



**వింజమూరు ,ఆగస్ట్20 ప్రభాతవార్త;** మండలంలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో వేంచేసియున్న గంగమ్మ ఆలయంలో మంగళవారం పొంగళ్ళుపెట్టి మొక్కులు తీర్చుకున్నారు. బండ్లు కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. గడిచిన రెండు రోజుల నుండి గంగమ్మ ఆలయంలో జలాదివాసం, ఊరేగింపు , జమ్మిచెట్టుకు పూజలు , గుడా రం, బొల్లి ఆవులు, పావనం, తదితర కార్య క్రమాలు నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పొంగళ్ళను తప్పెట్లు, మేళతాళాల మధ్య ఆలయానికి చేర్చారు. ఆలయంలో పూజారి గంగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు, చల్లా యానాదయ్య, చల్లా శ్రీనివాసులు, చల్లా మాల్యాద్రి, నీలం మాల్యాద్రి, చల్లా సుబ్బయ్య, మట్టే మాలకొండయ్య, మట్టే మాల్యాద్రి , గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**వింజమూరు, ఆగస్ట్ 20ప్రభాతవార్త:** వింజమూరు మేజర్ పంచాయతీ పరిధిలో నివాసముంటున్నవారందరూ తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక సర్పంచ్ నల్లగొండ్ల సుజన పేర్కొన్నారు. మంగళవారం పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీకాలనీలో దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నియంత్రణా మందును పిచికారీ చేయించారు. కాలనీలో పలు ప్రాంతాల్లో మురుగునీరు నిలిచిపోవడాన్ని గమనించి త్వరలోనే డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వస్తున్నాయని కావున పంచాయతీ పరిధిలో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పంచాయతీ చెత్త తరలింపు వాహనం వచ్చినప్పుడు మాత్రమే వేయాలన్నారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ



**కావలి రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కావలి తుఫాన్‌నగర్‌కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభాకర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ద్వారా స్థానిక శివరామసుబ్బయ్య గిరిజన కాలనీలోని నిరుపేద గిరిజనులకు మంగళవారం భోజన ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభాకర్‌రావు మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. పేదల కడుపు నింపే అవకాశం కల్పించిన సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రను అభినందించారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ ప్రభాకర్‌రావు గత నాలుగు సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా పేదలకు పలు సేవలు అందిస్తున్నారన్నారు. అందులో భాగంగా ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ చేయడం సంతోషంగా వుందని తెలిపారు. ప్రభాకర్‌రావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పందుల పెంపకం దారులను హెచ్చరించిన సిఐ హైమారావు



**బుచ్చి ఆగష్టు 20 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని శాంతినగర్‌లో, కూరగాయాల మార్కెట్ శ్మశానం పక్కన నివాసాలు ఉంటున్న పందుల పెంపక దారులను సిఐ హైమారావు హెచ్చరించారు. స్వయంగా ఆయన సిబ్బందితో పందుల పెంపకదారులు నివాసాలు వద్దకు వెళ్లి ఆయన హెచ్చరించారు. బుచ్చి నగర పాలక పంచాయితీలో మీకు సంబందించిన కొంతమంది శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తున్నారు. అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రకరకాల కారణాలతో రాత్రి పూట వీధులలో తిరిగితే సహించేదిలేదని అన్నారు. గత రెండు రోజుల క్రితం మున్సిఫల్ సిబ్బందిపైన దాడి చేయడం, దారినపోయి వారిని అడ్డగించి దాడులు చేయడం వంటివి చేస్తున్నట్లు ప్రజలు మా దృష్టికి తీసుకొని వస్తున్నారు. ఇకపైన ఇటువంటి సంఘటనలు పునరావృత్తం అయితే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.







## జనసేన క్రీయాశీలక సభ్యత్వంలో భాను కిరణ్ ద్వితీయస్థానం



**సంగం ఆగష్టు 20 ప్రభాతవార్త :** జనసేన పార్టీ క్రీయాశీలక సభ్యత్వంలో ఆత్మకూరు నియోజకర్గం లోద్వితీయ స్దానం, సంగం మండలంలో ప్రధమస్దానం సాధించిన దాడి భాను కిరణ్ ని ఆత్మకూరు నియోజకర్గం ఇంచార్జి నలిశెట్టి శ్రీదర్ ప్రశంసించారు. వాలింటర్ల సన్మాన కార్యక్రమంలో భాను కిరణ్‌ని కూడా సన్మానించారు. ఈ సందర్భంగా భానుకిరణ్‌ని శాలువా కప్పి సన్మానించారు. 316 క్రీయాశీలక సభ్యత్వం చేసినట్లు తెలిపారు. సంగం మండలం జనసేన పార్టీ ఉపాధ్యాక్షులు చల్లా రవిచంద్ర శుభా కాంక్షలు తెలిపారు. రెట్టించిన ఉత్సాహంతో ఇంకా సభ్యత్వ నమోదు చేయాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. సంఘం మండలం జనసేన పార్టీ ఉపాధ్యాక్షులు జనసేన పార్టీ ఉపాధ్యాక్షులు చల్లా రవిచంద్ర, సంగం మండలం చిరంజీవి యువత అద్యక్షులు మరియు జనసేన పార్టీ సీనియర్ నాయకులు అత్తిపాటి కృష్ణమోహన్, తదితరులు పాల్గోన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ రాజా రమేష్ ప్రేమ్‌కుమార్

### ఒక ప్రణాళికాబద్దంగా నమోదు

**కోవూరు , ఆగస్టు 20 ప్రభాతవార్త :** బూత్ లెవల్ అధికారులు ఈ నెల 21వ తేది నుంచి నెల రోజుల పాటు ఓటర్ల జాబితా నూతన నమోదు కార్యక్రమం జరుగుతుందని కోవూరు ఈఆర్‌వో , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజా రమేష్ ప్రేమ్‌కుమార్ అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం కోవూరు మండలంలోని బూత్ లెవల్ అధికారులకు ఈ ఓటర్ల జాబితా నమోదు పరిశీలనపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ లెవల్ అధికారి వారి వారి పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని తప్పనిసరిగా పరిశీలించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఇంటింటి పరిశీలన చేపట్టడం వలన తప్పనిసరిగా పారదర్శకత వస్తుందన్నారు. ముఖ్యంగా ప్రతి బీఎల్‌వో దీనికి సంబంధించి ఒక ప్రత్యేక రిజిస్టర్‌ను ఏర్పాటు చేసుకుని ఒక ప్రణాళికాబద్దంగా నెల రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. పరిశీలన సమయంలో ప్రతి ఇంటికి డోర్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. జీరో డోర్ నెంబర్ ఉండడానికి వీలు లేదన్నారు. ప్రజలు కూడా తమ ఇంటికి ఓటరు పరిశీలన కోసం వచ్చే బీఎల్‌వోలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల తహసీల్దార్లు నిర్మలానందబాబా, స్ఫూర్తి, వెంకటేశ్వర్లు, కృష్ణప్రసాద్, చంద్రశేఖర్‌లు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవి, సీనియర్ అసిస్టెంట్ సుధా , కోవూరు మండలంలోని అన్ని బూత్‌లకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం



**బుచ్చి ఆగష్టు 20 ప్రభాతవార్త :** రక్తదానం ప్రాణదానంతో సమానం అని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని తెలుగుదేశంనాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం సామాజిక ఆరోగ్యకేంద్రంలో రక్తదానం చేసిన దాతలకు దొడ్ల కోదండరామిరెడ్డి దాతృత్వంతో వారికి వాటర్‌బాటిల్స్ సర్టిఫికేట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తాను 16 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా కూడా ఉంటామని చెప్పారు. అనంతరం రవితేజా మాట్లాడుతు గత జూన్‌నెలో సాట్స్ మరియు ఆరోగ్య సిబ్బంది సంయుక్తంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 50 మంది రక్తదానం చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలో సిహెచ్‌సిలో మొట్టమొదటి సారిగా 50 మంది రక్తదానం చేయడం జరిగింది. మహాయాగ పౌండేషన్ ఈ వైద్యశాలలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. ఈ పౌండేషన్‌లో నాయకులు కోదండరామిరెడ్డి కూడా ఉన్నారు. మెడికల్ ఆఫీసర్ పద్మజా తో చర్చించి 50 మంది రక్తదానం చేసిన వారికి దొడ్ల కోదండరామిరెడ్డి దాతృత్వంతో వారిని సత్కరించి వారికి బాటిల్స్ బహుకరించడం జరిగిందని ఆయన తెలిపారు. 50 మంది రక్త దానం 150 మందికి ఉపయోగపడిందని అన్నారు. రానున్న రోజులలో మహాయాగ పౌండేషన్ ద్వారా హాస్పటల్‌లో పలు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు రవితేజా తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రమద్, డాక్టర్ సొల్లేటి వెంకట సుశృత, వైద్యసిబ్బంది సుబ్బయ్య, తదితరులు పాల్గోన్నారు.

## కూరగాయాల దుకాణాలు మార్కెట్లోనే ఉండాలి



**బుచ్చి ఆగష్టు 20 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ మార్కెట్లో మాత్రమే కూరగాయాల విక్రయాలు జరగాలని నగర కమీషనర్ రమణబాబు సూచించారు. చెన్నూరురోడ్డుపై కూరగాయాలు విక్రయిస్తున్న వ్యాపారస్తులతో ఆయన మాట్లాడారు. చెన్నూరు రోడ్డుపై వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, మార్కెట్లో వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు నష్టపోతున్నారని చెప్పారు. వ్యాపారస్తులు మార్కెట్లో వ్యాపారాలు చేసుకోవాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కమీషనర్‌ని అభినందించిన టిడిజి జిల్లా నాయిబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు



**బుచ్చి ఆగష్టు 20 ప్రభాతవార్త :** బుచ్చి నగరపంచాయితీ కమీషనర్ రమణబాబు తీసుకుంటున్న పలు నిర్ణయాల పట్ల నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని జిల్లా నాయిబ్రాహ్మణ సాధికార సమితి అద్యక్షులు అల్లూరి శ్రీహరి అభినందించారు. ఈ సందర్భంగా కమీషనర్‌ని శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతు పట్టణంలో ఇటీవల జరిగిన డ్రైవ్‌లో కమీషనర్ రమణబాబు సేవలు ఆదర్శనీయమని అన్నారు. ఆహారనాణ్యత, శుభ్రత, కొలమానం, పాటించని వారిపై చర్యలు తీసుకోవడం, నగర పంచాయితీ ఆదాయ వనరులు పెంచేందుకు ట్రేడ్ లైసెన్స్‌లు, ఎన్‌క్రోచ్‌మెంట్ ట్యాక్స్, పెంచడం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. ఇటీవల మున్సిఫల్ కార్మికులపై దాడి విషయంలో ఆయన ఎంతో చాకచక్యంగా వ్యవహారించి మున్సిఫల్ కార్మికులకు న్యాయం చేసేందుకు తీవ్రంగా కృషి చేశారని కమీషనర్‌ని కొనియాడారు.

## జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారానికి జనసేన నిరసన



**సంగం ఆగష్టు 20 ప్రభాతవార్త :** కోలకత్తాలోని ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తు జనసేన ఆద్వర్యంలో సంగంలో జనసేన నాయకులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు మావిళ్ళ ఆనందరావు ,గుమ్మలపాటి మదన్‌కుమార్ మాట్లాడుతు జూనియర్ డాక్టర్‌ని అత్యాచారం చేసి, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా డాక్టర్లకు గట్టి బందోబస్తు కల్పించాలని వారు కోరారు.

## సంగం సిఐని కలిసిన బిజెపి నేతలు



**చేజర్ల ఆగష్టు 20 ప్రభాతవార్త :** సంగం సిఐ వేమారెడ్డిని చేజర్ల మండలం బిజెపి నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐని బిజెపినేతలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఉన్న శాంతి భద్రతలపై ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్‌నాయకులు బత్తల కృష్ణయ్య, సుంకు బాలయ్యనాయుడు, చిన్నారెడ్డి ఉన్నారు.

## అఖిల భారత స్థాయిలో రాణించిన టీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థి



**కందుకూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) బీఏ, విద్యార్థి కూచిపూడి గోపిచంద్ ఎన్సీ ఈఆర్టీ నిర్వహించిన అఖిల భారత ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్, బీఏడ్ (ఆర్ట్స్) విభాగంలో ఆల్ ఇండియా 204వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంకు, రిజర్వేషన్ కేటగిరిలో 4వ ర్యాంకు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక సామాన్య గ్రామీణ ప్రాంత కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థి అఖిల భారత స్థాయిలో ఈ విధంగా రాణించడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఆయన అభినందించారు. వెంటనే వెయ్యి రూపాయలు నగదు పారితోషికాన్ని విద్యార్థికి అందించారు. టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం అఖిల భారత స్థాయిలోను మరియు రాష్ట్ర స్థాయిలోను పోటీ పరీక్షల్లో రాణించి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గత సంవత్సరం ప్రతిష్టాత్మకమైన ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ హైదరాబాద్ నందు కళాశాల స్పెషల్ ఇంగ్లీష్ విద్యార్థినీ, షర్ఫున్సీసా బేగం సీటు సాధించిందని, సింధుజా అనే విద్యార్థినీ రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్- మైసూర్లో ఆంగ్ల విభాగంలో రాష్ట్రస్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించి సీట్లు పొందారని గుర్తు చేశారు. కూచిపూడి గోపిచంద్‌ను కళాశాల అద్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## కావలి మున్సిపాల్టీ పరిధిలో బిజెపిని మరింతగా బలోపేతం చేయాలి



**కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలో బిజెపి పార్టీని మరింతగా బలోపేతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కావలి హోటల్ నమస్కార్ సమావేశ మందిరంలో మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన కావలి పట్టణ పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. బిజెపి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి బలం పుంజుకుని పార్టీ సత్తా నిరూపించాలన్నారు. పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. కావలి మున్సిపాల్టీలోని పలు సమస్యలపై తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. ప్రతి నెల చివరి ఆదివారం ప్రధానమంత్రి మనకీబాత్ వీక్షించే కార్యక్రమాన్ని ప్రతి మున్సిపాల్టీ పరిధిలో ప్రతి బూత్ స్థాయిలో వీక్షించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాక కమల, కావలి పట్టణ ఇన్‌చార్జ్ గిరికుమార్‌గౌడ్, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచర్ల మురళికృష్ణనాయుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు పూనూరు మాధవిరెడ్డి, పదాధికారులు పాల్గొన్నారు.

## అపస్మా కరస్పాండెంట్స్‌కు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు




**నెల్లూరు, ఆగస్టు20 ప్రభాతవార్త-విద్య :** అపుస్మా ఆధ్వర్యంలో జిల్లాలోని అపుస్మా కరస్పాండెంట్స్ కు మంగళవారం నగరంలోని స్దానిక నేతాజీ పైలెట్ పాఠశాలలో అగ్నిప్రమాదాల నివారణ అంశంపై అవగాహణ సదస్సు ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నిమాపకశాఖ ఐజీ మాదిరెడ్డి ప్రతాప్ పాల్గొని మాట్లాడారు. వేసవిలో ఎకు ్కవగా అగ్ని ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, పాఠశాలల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధలను తప్పక పాటించాలన్నారు. అలాగే అతి తక్కువ ఖర్చుతో పేదలకు మంచి విద్యను అందించేదుకు ముందుకు వస్తున్న బడ్జెట్ పాఠశాలలనిర్వాహకులను ఆయన అభినందించారు. రాష్ట్రంలో ప్రయివేట్ పాటశాలలనిర్వాహకుల సమస్యలను పరిష్కరించేందుకు అపుస్మా చేస్తున్న పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం పాఠశాలల నిర్వాహకులు అడిగిన ప్రశ్నలకు అధికారులు, డాక్టర్స్ సమాదానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అపుస్మారాష్ట్ర ప్రధాన కార్యదరి ్శ తులసి విష్ణు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్, కార్యదరి ్శ వెంకట్రామయ్య, నేతాజీ పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ సుబ్బరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కావ్యను కలిసిన రూరల్ సిఐ రాజేశ్వరరావు



**కావలి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వరరావు మంగళవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి)ని కలిశారు. ఎమ్మెల్యేకు పూలమొక్కను అందజేసి సత్కరించారు. విధి నిర్వహణలో బాగా పనిచేసి తనకు, ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ఎమ్మెల్యే కావ్య తెలిపారు.

## 'పేట'లో జనసేనపార్టీ సభ్యత్వ నమోదు



**అనుమసముద్రంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఆత్మకూరు జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేసిన మండల అధ్యక్షులు, నాయకుల సన్మాన సభలో ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఏఎస్‌పేట జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషాను శాలువాలతో సత్కరించారు. ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అబీద్, భానుచంద్ర, చంద్రారెడ్డి, రియాజ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## మలేరియా వ్యాధిపై గురుకుల విద్యార్థినీలకు అవగాహన

**కండలేరుడ్యాం(రాపూరు), ఆగస్టు20ప్రభాతవార్త :** ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా వెపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి ఆధ్వర్యంలో కండలేరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల,మరయు కళాశాలలోని విద్యార్థినీలకు మలేరియా జ్వరాలపై అవగాహన కల్పించారు. సర్ డాక్టర్ రోనాల్డ్ రాస్ మలేరియా వ్యాధి ఆడ అనాఫిలస్ దోమ ద్వారా మానవులలో వ్యాప్తి చెందుతుందని 1897వ సంవత్సరం ఆగష్టు 20వ తేది సికింద్రాబాద్ లోని మిలటరీ కంటోన్మెంట్ ఆసుపత్రిలో మొట్టమొదట కనుక్కోవడం జరిగిందన్నారు. ఆ రోజును ప్రపంచ ఆరోగ్య సంస్థ అంతర్జాతియ దోమల దినోత్సవంగా ప్రకటించిందని డాక్టర్ రాజకుమారి తెలిపారు. హెల్త్ సూపర్ వైజర్ లింగమూర్తి మాట్లాడుతూ దోమ కుట్టకూడదు అంటే దోమల పెరుగుదలను లార్వ దశలోనే గుర్తించి నిర్మూలించాలని చెప్పారు. తప్పని సరిగా వారంలో శుక్రవారం రోజును డ్రైడేగా పాటించి ఇంటి పరిసర ప్రాంతాలలో వృధా నిటి నిల్వలనుతొలగించాలని, వారంలో ఒక రోజు ఇంటిలో నిరు నింపుకునే అన్ని తొట్టేలను, పాత్రలను శుభ్రపరుచుకోవాలని, మురుగునీటి కాల్వలలో పూడిక తీసి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అలాగే దోమలు కుట్టకుండా రాత్రి పూట ప్రజలందరూ దోమ తెరలను వాడాలని ,పగలు దోమలు కుట్టకుండా పోడవాటి దుస్తులు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్, ఆరోగ్య కార్యకర్తలు శిరిషా, లక్ష్మీ, యంఎల్‌హెచ్‌పి ,కళాశాల ఆరోగ్యకార్యకర్త గౌరి తదితరులున్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఒలతో సమావేశం

**వింజమూరు, ఆగస్ట్20ప్రభాతవార్త:** వింజమూరు తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసిల్దార్ ఎస్.ఎం.హమీద్ అధ్యక్షతన బిఎల్‌ఒల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు పూర్తయిన వారికి ఓటు హక్కు కల్పించాలన్నారు. గ్రామాల్లో నివాసం లేని వారు, మృతిచెందిన వారి ఓటు తొలగింపు విషయంపై సమగ్ర సమాచారం సేకరించాలన్నారు. సవరణలు, చేర్పు, మార్పులు చేయాలన్నారు. 1.1.2025నాటికి 18సంవత్సరాలు పూర్తయిన వారికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈనెల 22నుండి సెప్టెంబర్ 19వ తేదీ వరకు ఇంటింటా సర్వే నిర్వహించి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ శిరాజ్, సీనియర్ సహాయకులు సి.హెచ్.సుధాకర్, ఎలక్షన్ ఆపరేటర్ శ్రీలక్ష్మి, బిఎల్‌ఒలు, సూపర్‌వైజర్లు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాచార ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి



**నెల్లూరు, ఆగస్టు 20 ప్రభా తవార్త -విద్య :** కలకత్తా నగరంలో మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటనలో దోషులు ఎంత పెద్దవారైనా వారికి కఠినంగా శిక్షించాలని పాస్టర్స్ వెల్ఫేర్ నేషనల్ కన్వీనర్ జయప్రకాష్ కోరారు. మంగళవారం నగరంలోని స్దానిక గాంధీబొమ్మ సెంటర్‌లో అసోసియషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు యావత్ సమాజం తలదించుకునే విధంగా వైద్యురాలిపై అత్యాచారం, అపై హత్య సంగటన జరిగిందన్నారు. ఎంతో ఉన్నత భవిష్యత్ ఉన్న ఆమె ఇలా అర్దాంతరంగా తనువు చాలించటం బాధాకరమన్నారు. మృతురాలి కటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుబూతిని వ్యక్తంపరిచారు. నిదింతులను తక్షణం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు హనోక్, బెన్‌హర్‌బాబు, యేసురత్నం, కిషోర్ కుమార్, ఉత్తం ఆనంద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.